# 10. వేమన శతకం

**బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి :**

* బొమ్మలో ఏం జరుగుతున్నది?
* ఇట్లాంటి కార్యక్రమాలు మీ బళ్ళో ఎప్పుడైనా జరిగాయా?
* నీవు వాటిలో పాల్గొంటే ఏ కళను ప్రదర్శిస్తావు?
* నీకు వచ్చిన ఒక పాట లేదా పద్యం చదువు.

**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.

1

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : చెడ్డవాడు ఆర్భాటంగా మాట్లాడుతాడు. మంచివాడు ప్రశాంతంగా మాట్లాడుతాడు. కంచు ఖంగున మోగుతుంది. కాని బంగారం అట్లా మోగదు కదా!

2

ఉప్పుకప్పురంబు నొక్క పోలిక నుండుc
జూడ జూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : ఉప్పు – కర్పూరం రెండు చూడటానికి పైకి తెల్లగానే ఉంటాయి. కాని చప్పరించి చూస్తే రుచులు వేరుగా ఉంటాయి. అట్లాగే మానవులందరు పైకి ఒకే మాదిరి కనిపిస్తారు. కానీ వారి గుణాలను బట్టి మంచి వారెవరో, చెడ్డ వారెవరో తెలుస్తుంది.

3

అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగc దినగ వేము తియ్యనుండు
సాధనమున బనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : మళ్లీ మళ్లీ పాడుతూ ఉంటే రాగం చక్కగా కుదురుతుంది. మళ్లీ మళ్లీ తినడం వల్ల చేదైన వేప కూడా తియ్యగా అనిపిస్తుంది. అట్లాగే, ఏ పనినైనా పదే పదే చేయడం వల్ల అనుకూలంగా మారుతుంది.

4

అనువుగాని చోట నధికులమనరాదు
కొంచెమైన నదియు గొదువగాదు
కొండయద్దమందు గొంచెమైయుండదా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : వీలుకాని చోట గొప్పవాళ్లమని అనుకోకూడదు. అక్కడ మన గొప్పదనం కనిపించకపోయినా తక్కువేమి కాదు. ఎలాగంటే పెద్ద కొండ అద్దంలో చాలా చిన్నదిగానే కనపడుతుంది కదా!


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22
SCERT TELANGANA

5

ఇనుము విరిగెనేని ఇరుమారు ముమ్మారు
కాచి యతుకవచ్చు గమ్మరీడు
మనసు విరిగెనేని మరియంట నేర్చునా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : కమ్మరి విరిగిన ఇనుప వస్తువుని ఎన్ని సార్లయినా కొలిమిలో కాల్చి అతికిస్తాడు, కాని మనసు విరిగితే దాన్ని అతుకలేము.

6


తప్పులెన్ను వారు తండోపతండంబు
లుర్విజనుల కెల్ల నుండు తప్పు
తప్పులెన్ను వారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : లోకంలో ప్రతి మానవుడు తప్పు చేస్తాడు కాని ఎదుటి వారి తప్పులే లెక్కిస్తాడు. తప్పు పట్టే వారికి తమ తప్పు తెలువదు.

7

తల్లిఁదండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : తల్లిదండ్రులపై దయలేని కొడుకు పుట్టినా ఒక్కటే, చచ్చినా ఒక్కటే! పుట్టలో చెదలు పుడుతుంది. నాశనమవుతుంది. దానివల్ల ఎవరికి ఏం లాభం?

8

మేడిపండు చూడ మేలిమైయుండును
పొట్టవిప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : మేడిపండు పైకి నిగనిగలాడుతూ ఉంటుంది కాని పొట్ట చీల్చి చూస్తే పురుగులుంటాయి. అట్లాగే పిరికివాడు పైకి బింకంగా కనిపించినా వానిలో పౌరుషమేమీ ఉండదు.

SCERT TELANGANA

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) పద్యాల పోటీ అంటే తెలుసా? ఎట్లా జరుపుతారు? నువ్వయితే ఏ ఏ పద్యాలు పాడుతావు?

(ఆ) పద్యాలను కంఠస్థం చేయండి, రాగంతో పాడండి.



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది భావాలకు తగిన పద్యపాదాలు రాయండి.

1. మంచివాడు మృదువుగా మాట్లాడుతాడు.

2. ప్రయత్నంతో పనులన్నీ సాధించవచ్చు.

3. మనస్సు విరిగితే అతుకలేము.

4. పైకి చూడడానికి మేడిపండు బాగానే కనపడుతుంది.

(ఆ) కింది పద్యంలో తారుమారైన పద్యపాదాలను క్రమంలో రాయండి.

పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా!
విశ్వదాభిరామ వినురవేమ!
పుట్టనేమి వాడు గిట్టనేమి?
తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

(ఇ) కింది పద్యాలు పూరించండి.

1. అనువుగాని చోట ________________

________________

________________

________________ వినురవేమ!

2. అల్పుడెప్పుడు ________________

________________

________________

________________ వినుర వేమ!





III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) పురుషులలో పుణ్య పురుషులు వేరు ఎందుకు?

________________

________________

________________

________________

(ఆ) తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడిని చెదలతో ఎందుకు పోల్చాడు?

________________

________________

________________

________________

(ఇ) మనసు విరగడం అంటే మీకేం అర్థమైంది?

________________

________________

________________

________________



SCERT TELANGANA



## IV. పదజాలం

**(అ) కింది పదాల వంటివి మరికొన్ని రాయండి.**

ఉదా: కొట్టకు, తిట్టకు.

1. ________ 4. ________ 7. ________

2. ________ 5. ________ 8. ________

3. ________ 6. ________ 9. ________

**(ఆ) కింది పదాలను జంటపదాలు అంటారు. ఇట్లాంటి పదాలు మరికొన్ని రాయండి.**

ఉదా: మంచి – చెడు, తడి – పొడి

____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

**(ఇ) పట్టిక చదువండి. పదాల ఆధారంగా వీలైనన్ని వాక్యాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| నేను<br>హరి<br>మాధవి<br>అలీ<br>జాన్సన్<br>లక్ష్మి | ఆదివారం<br>సోమవారం<br>శుక్రవారం<br>బుధవారం | ఊరికి<br>సినిమాకు<br>సర్కస్‌కు<br>జాతరకు<br>బజారుకు | పోయింది<br>పోయాడు<br>పోయాను |

ఉదా: నేను ఆదివారం సినిమాకు పోయాను.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

**(ఈ) కింద గీత గీసిన పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. ఈ <u>ఉర్విలో</u> ఎన్నో రకాల చెట్లున్నాయి. ______________

______________________________

2. మంచిపనులు చేసే వారిని <u>సజ్జనులు</u> అంటారు. ______________

______________________________

3. నేనే <u>అధికుడ</u>నని ఎప్పుడూ అనుకోకూడదు. ______________

______________________________

4. జాతరకు జనాలు <u>తండోపతండాలు</u>గా వచ్చారు. ______________

______________________________

**(ఉ) కింద గీత గీసిన పదాలకు వ్యతిరేకార్థం ఇచ్చే పదాలు రాయండి.**

1. <u>కోపం</u> వల్ల గొప్పతనం తగ్గిపోతుంది. ______________
2. <u>దుర్జనుల</u> స్నేహం చేయవద్దు. ______________
3. ముగ్గురు మిత్రులు <u>ముచ్చు</u> గుణము లేనివారు. ______________
4. <u>పిరికి</u>వానిగా ఉండకూడదు. ______________
5. మన <u>మేలు</u> కోరువాడు స్నేహితుడు. ______________



## V. సృజనాత్మకత

**పద్యాల తాత్పర్యాల ఆధారంగా ఉండవలసిన, ఉండకూడని గుణాల పట్టిక రాయండి. వాటితో సూక్తులు తయారు చేయండి.**



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది పదాలు స్పష్టంగా చదవండి. వీటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కప్ప | చక్కనిచుక్క | పాలబుగ్గ | రచ్చబండ | పూలసజ్జ |
| కొత్తమెత్త | పాలపిట్ట | కొర్రమట్ట | అమ్మమాట | రొయ్యలు |

SCERT TELANGANA

(ఆ) ఈ కింది అక్షరాలు స్పష్టంగా పలకండి.

ప్ప క్క గ్గ చ్చ జ్జ ట్ట త్త ద్ద న్న

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే వాటిని "ద్విత్వాలు" లేదా "ద్విత్వాక్షరాలు" అంటారు.

(ఇ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలు రాయండి. మీకు తెలిసిన మరికొన్ని పదాలు రాయండి.

____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________

## ప్రాజెక్టు పని



శతక పద్యాలు సేకరించండి. నచ్చిన పద్యాలు రాసి, తరగతిలో చదివి వినిపించండి. గోడ పత్రికలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పద్యాలు కంఠస్థం చేసి రాగయుక్తంగా చదువగలను. | ఔను / కాదు |
| 2. | పద్య పాదాలు సరిచేసి, పద్యాలు పూరించగలను. | ఔను / కాదు |
| 3. | పద్యాల తాత్పర్యాలు సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | ఉండాల్సినవి, ఉండకూడనివి - పట్టిక, సూక్తులు రాయగలను. | ఔను / కాదు |



### సూక్తి

మోసం చేయడం కంటే ఓటమిని పొందడమే గౌరవదాయకమైన విషయం. - అబ్రహాం లింకన్

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22